

గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ మైనింగ్ మాఫియా తెర వెనుక రాజకీయం చేస్తోంది. ప్రజాస్వామ్యానికి గ్రామాలే పట్టుకొమ్మలని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన మాటలు అక్షరసత్యాలైతే.. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా కొంతమంది అక్రమార్కులు సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. జిల్లాలో మైనింగ్ మాఫియా ఆగడాలు రాజకీయాలను మార్చేస్థాయిలో ఉన్నాయంటే అక్రమార్కులు ఏ స్థాయిలో ప్రకృతి సంపదను దండుకుంటున్నారో ఆలోచింపజేస్తోంది.




# ఏకగ్రీవాల వెనుక మాఫియా నీడ

- అక్రమాలకు అండగా నిలిచే నేతలకే మైనింగ్ మాఫియా మద్దతు
- వీడీసీలు, ఇసుకాసురుల కనుసన్నల్లో ఏకగ్రీవాలు
- అనుకూల వ్యక్తి గెలుపు కోసం నామినేషన్లను అభ్యర్థుల ఉపసంహరణకు ఒత్తిళ్లు
- సహకరిస్తున్న స్థానిక పోలీసులు
- వేలం, బలవంతపు ఏకగ్రీవాలు వద్దన్న ఆదేశాలు బేఖాతర్
- ఫిర్యాదులు వస్తున్నా చర్యల్లేవ్
- పట్టించుకోని ఉన్నతాధికారులు

నిజామాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో మైనింగ్ మాఫియా తెర వెనుక చక్రం తిప్పుతోంది. రాబోయే ఐదేళ్ల గ్రామాల్లో తమ హవా సాగాలంటే తమకు నచ్చిన వ్యక్తులు సర్పంచ్‌లుగా, వార్డుసభ్యులుగా ఉండాలనే ఉద్దేశంతో మైనింగ్ మాఫియా ఎంతకైనా వెళ్తోంది. మాక్లూర్‌లోని మాధాపూర్‌లో సర్పంచ్ స్థానం ఎస్సీ రిజర్వ్ కాగా, ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు. ఆ గ్రామంలో ఇసుక, మొరం మాఫియాను నిర్వహిస్తున్న ఓ నాయకుడు గత మూడు రోజులుగా సర్పంచ్ అభ్యర్థులను జిల్లాకేంద్రంలోని ఓ హోటల్‌లో ఉంచి నామినేషన్లు ఉపసంహరించుకునేలా ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలున్నాయి. శనివారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగా పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులచేత నామినేషన్‌లు ఉపసంహరించి తమకు అనుకూలమైన వ్యక్తిని ఏకగ్రీవం చేసుకున్నట్లు తెలుస్తోంది.

**అక్రమార్కుల కనుసన్నల్లోనే ఏకగ్రీవాలు!**

జిల్లాలోని ఆర్మూర్, భీంగల్, కమ్మర్‌పల్లి, సిరికొండ, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, మాక్లూర్‌తోపాటు మరికొన్ని ప్రాంతాల్లో ఎక్కడైతే మొరం, ఇసుక తవ్వకాలు అక్రమంగా జరుగుతాయో అక్కడ ఏకగ్రీవాలన్నీ మైనింగ్ మాఫియా కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒకవైపు ఎన్నికల కమిషన్.. మరోవైపు కలెక్టర్ వేలం పాటలు, బలవంతంగా ఏకగ్రీవాలు చేయవద్దని ఆదేశాలు ఇస్తున్నా జిల్లాలో వీడీసీలు, మైనింగ్ మాఫియాదే హవా కొనసాగుతోంది. మండలస్థాయిలో రెవెన్యూఅధికారులతో పాటు పోలీసులు మైనింగ్ మాఫియా కనుసన్నల్లోనే పని చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే జిల్లాలో వేలం పాటలు, ఏకగ్రీవ సర్పంచ్ స్థానాల విషయంలో కలెక్టర్, సీపీల దృష్టికి ఫిర్యాదులు వచ్చినా చర్యలకు మాత్రం అధికారులు వెనుకాడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు మైనింగ్ మాఫియాకు ఉండడంతో అధికారులు సైతం ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు.

**ఆర్మూర్, బాల్కొండ, బోధన్‌లో విచ్చలవిడిగా..**

ప్రకృతి సంపద అయిన ఇసుక, మొరం అక్రమ తవ్వకాలు ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలలోతో పాటు బోధన్ డివిజన్‌లోనూ జోరుగా సాగుతున్నాయి. అనేక



ప్రాంతాలలో అక్రమార్కులు ఇసుక, మొరం తవ్వకాలు చేస్తూనే ఉన్నారు. బాల్కొండ, (మిగతా 8లో..)

**సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులు రూ. 30లక్షలకు పైనే..**

మోర్తాడ్ మండలం దొన్‌కల్‌లో సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు రూ.30లక్షలకు పైనే వేలంలో దక్కించుకున్నట్లు ఆరోపణలున్నాయి. వేల్పూర్ మండలం అంక్సాపూర్ సర్పంచ్ పదవి వీడీసీ ఆధ్వర్యంలో రూ.26 లక్షల పైనే వేలంలో దక్కించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామంలో మొరం, ఇసుక దందాలో ఆరితేరిన మాజీ సర్పంచ్ అతని కుమారుడు కలిసి ఎస్సీ రిజర్వ్ అయిన స్థానంలో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తిని ఏకగ్రీవం చేసేందుకు ఏకంగా పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులతో నిజామాబాద్‌లోని ఓ స్టార్ హోటల్‌లో మకాం వేసినట్లు తెలుస్తోంది. పోటీలో ఉన్న ముగ్గురిలో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తితో పాటు మిగతా ఇద్దరిని సయోధ్యకు పిలిచి స్టార్ హోటల్‌లోనే వారిని నిర్బంధించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేలం, ఏకగ్రీవాలు చేయొద్దని అధికారులు చెప్తున్నా జిల్లాలో మైనింగ్ మాఫియా జోరుగా సాగుతున్న ప్రాంతాల్లోఏకగ్రీవాల వెనక రూ.లక్షలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది.




అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సుదర్శన్‌రెడ్డి

## ప్రతీఒక్కరు అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలి

- ఆయన రాసిన రాజ్యాంగం వల్లే మనకు హక్కులు
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి

రెంజల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వమేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతీఒక్కరు ఆయన ఆశయలను అనుసరించాలని అన్నారు. ప్రపంచ దేశాలను పరిశీలించి (మిగతా 8లో..)



రాంపూర్‌లో ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న జేడీఏ

## యాసంగికి సరిపడా ఎరువులు

- జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి

కోటగిరి, డిసెంబరు6 (ఆంధ్రజ్యోతి): యాసంగి సీజన్‌కు జిల్లాకు సరిపడా అన్నిరకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వీరస్వామి పేర్కొన్నారు. మండలంలోని ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, కొత్తపల్లి సహకార సంఘం పరిధిలోని రాంపూర్‌లో ఎరువుల నిల్వలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీచేశారు. ఎరువులకు సంబంధించిన పలు రికార్డులను, బిల్ బుక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు అన్నిరకాల ఎరువులు అందుబాటులో ఉంచేందుకు సహకార సంఘాల కార్యదర్శులు కృషిచేయాలని సూచించారు. ఎంతమేర నిల్వచేశారో తెలుసుకోవడంతోపాటు అవసరమైన మేర ఇండెంట్ పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ అధికారి రాజు, కార్యదర్శులున్నారు.



అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ

## బాల్య వివాహాలను అరికట్టడంలో మత పెద్దలు కీలకపాత్ర పోషించాలి

- పోలీసు కమిషనర్ సాయిచైతన్య

సుభాష్‌నగర్, డిసెంబరు6 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టడంలో మతపెద్దలు కీలకపాత్ర పోషించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అన్నారు. జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అన్నిమత పెద్దలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోలీసుకమిషనర్ సాయిచైతన్య హాజరై మాట్లాడారు. మతపెద్దలు బాల్యవివాహాలు అరికట్టాలని అన్నారు. పిల్లల వయసునిర్ధారణలో తప్పుడు ఆధార్,పాన్‌కార్డులు సమర్పించే ఘటనలు పెరుగుతున్నాయన్నారు. బాల్యవివాహ నిషేధచట్టం2006 ప్రకారం కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. అనంతరం మహిళాశిశు సంక్షేమాధికారి రసూల్‌బీ మాట్లాడుతూ బాల్యవి వాహాల నిర్మూలనకు మహిళాశిశు సంక్షేమశాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో గౌరవఅతిథిగా ఉమెన్స్ కమిషన్ సభ్యురాలు సుధం లక్ష్మి, జిల్లామైనార్టీ అధికారి క్రిష్ణవేణి, ఏఆర్‌కే ఎడ్యుకేషన్ సభ్యురాలు సునీత, సఖీటీం, పోషణ అభియాన్ టీం తదితరులున్నారు.

**శాంతిభద్రతల రక్షణలో హోంగార్డుల పాత్ర అసాధారణం**

శాంతిభద్రతలను రక్షణలో (మిగతా 8లో..)


ఎన్నికల నిర్వహణ బాధ్యత పోలీసులదే : సీపీ 8





## హోదా దక్కినా అభివృద్ధికి దూరమేనా? 6

- నెలల క్రితం మునిసిపాలిటీ హోదా
- ఇప్పటికీ మంజూరుకాని సిబ్బంది
- కుంటుపడిన అభివృద్ధి పనులు

## సంత మల్లన్న.. సల్లంగా సూడు 7

- నేటి నుంచి అంక్సాపూర్‌లో ఉత్సవాలు
- రేపు జాతర, రథోత్సవం
- ముస్తాబైన మల్లన్న స్వామి ఆలయం


## ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఎడపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఎడపల్లి మండలంలోని జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల సంఖ్య, సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలకు మినహాయించి మిగిలిన స్థానాలకు మాత్రమే ఎన్నికలు జరపాలని, పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తల్తెకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ తమ ఓటు



ఓటరు స్లిప్పులను పరిశీలిస్తున్న కలెక్టర్

హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతీ పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత జాగ్రత్తగా ఓట్లలెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించాలని, కోరంను సరిచూసుకుని ఉప సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని, ఎన్నికల నియమావళిని పక్కాగా (మిగతా 8లో..)



కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులు, విద్యార్థులు

## అవినీతిని అంతం చేయాలంటే.. ప్రజల్లో చైతన్యం రావాలి

- ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్

ఇందూరు, డిసెంబరు6 (ఆంధ్రజ్యోతి): అవినీతిని అంతం చేయాలంటే ప్రజల్లో చైతన్యం రావాలని నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని జీజీ కళాశాలలో శనివారం అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు అందే క్రమంలో అవినీతి ఎక్కువగా జరుగుతుందని (మిగతా 8లో..)

## 9న గిరిరాజ్ కళాశాలలో జాబ్‌మేళా

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 9న గిరిరాజ్ గవర్నమెంట్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు టాస్క్ మేనేజర్ రఘుతేజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఆడిటోరియంలో ఈ జాబ్ మేళాను ఉదయం 10గంటల నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రిలయన్స్ జియోలో పాయింట్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగావకాశాలున్నాట్లు తెలిపారు. ఉద్యోగం పొం దినవారు నవీపేట, నందిపేట, బాల్కొండ, వేల్పూర్ మండలాల్లో ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు డిగ్రీ, ఇంటర్, డిప్లొ మాచేసి ఉండాలని వయసు 29 ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు జాబ్‌మేళాకు హాజరుకావాలని తెలిపారు.


## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

.... వివరాలు 7లో


## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు

- జిల్లా న్యాయాధికారి భరతలక్ష్మీ




మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి భరతలక్ష్మీ

ఆర్మూర్‌టౌన్,డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా న్యాయాధికారి భరత లక్ష్మీ హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. శనివారం ఆర్మూర్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో జాతీయలోక్ అదాలత్‌పై పోలీస్‌లు, న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయలోక్ అదాలత్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా న్యాయాదికారిని భరతలక్ష్మీ మాట్లాడుతూ కక్షిదారులు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృదా చేసుకోకుండా రాజమార్గంలోనే రాజీ చేసుకోవాలని సూచించారు. ఈనెల 21న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు ఇష్టపూర్వకంగా రాజీ పడే కేసులను పరిష్కరించాలన్నారు. పోలీస్‌లు బలవంతంగా ఇరువర్గాల వారిని రాజీ పడేలా చేస్తే పోలీస్‌లపై నమ్మకం పోతుందన్నారు. ఇకపై ఏ కేసులైన లాయర్ నోటీస్ ద్వారా లోక్‌అదాలత్‌లో పరిష్కరించే విధంగా చూడాలని న్యాయాధికారి సూచించారు. సూచించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ కోర్టు ఆవరణలోని పరిసరా ప్రాంతాలను జిల్లా న్యాయాధికారిని భరతలక్ష్మీ (మిగతా 8లో..)

## ఏకగ్రీవాల జోరు

జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల జోరు కొనసాగుతోంది. ఇప్పటికే మొదటి విడత సర్పంచ్, వార్డు స్థానాలలో 29 సర్పంచ్ స్థానాలు, 575 వార్డులు ఏకగ్రీవం కాగా, 2వ విడతలో 37 సర్పంచ్ స్థానాలు, 700 వరకు వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.



- 2వ విడతలో 37 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం
- కొనసాగుతున్న 3వ విడత నామినేషన్‌ల పరిశీలన

నిజామాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 2వ విడత నామినేషన్‌ల ఉపసంహరణ గడువు శనివారం ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకోవడంతో జిల్లాలో 37 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. జిల్లాలో 2వ విడత ఎన్నికలు జరుగుతున్న 8 మండలాలలో 37 సర్పంచ్ స్థానాలు, 700 వరకు వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 3వ విడత నామినేషన్‌ల పరిశీలన సాగుతుండగా అక్కడ కూడా చాలాచోట్ల సర్పంచ్, వార్డు స్థానాలకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడంతో 3వ విడతలోనూ ఏకగ్రీవాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. 2వ విడత ఏకగ్రీవమైన సర్పంచ్ స్థానాలలో సిరికొండ మండలంలో 6, ధర్పల్లి మండలంలో 6, నిజామాబాద్ మండలంలో 4, మోపాల్ మండలంలో 1, డిచ్‌పల్లి మండలంలో 7, జక్రాన్‌పల్లి మండలంలో 3, మాక్లూర్ మండలంలో 7 సర్పంచ్ స్థానాలు ఉన్నాయి. సిరికొండ మండలంలో గోప్యానాయక్‌తండా, నర్సింగ్‌పల్లి, మెట్టుమర్రితండా, సర్పంచ్ తండా, వర్షిన్ తండా, గోప్యాతండా గ్రామాలుండగా ధర్పల్లి మండలంలో మద్దుల్‌తండా, ఇందిరానగర్‌తండా, సీతాయిపేట్, మోబిన్ సాబ్‌తండా, గుడితండా, నడిమితండాలు ఉన్నాయి. డిచ్‌పల్లి మండలంలో కారేపల్లి, బీబిపూర్, నర్సింగ్‌పూర్, బీబిపూర్‌తండా, మిట్టాపల్లితండా, కొరట్‌పల్లితండా, నక్కలగుట్ట తండాలు ఏకగ్రీవమయ్యాయి. నిజామాబాద్ రూరల్ మడంలంలో పాల్దా, కేశాపూర్, లింగితండా, ధర్మారంతండాలు ఉన్నాయి. మోపాల్ మండలంలో నర్సింగ్‌పల్లి, జక్రాన్‌పల్లి మండలంలో మునిపల్లి, మనోహరబాద్, నల్లగుట్టతండా, మాక్లూర్ మండలంలో మాదాపూర్, గంగారమంద, (మిగతా 8లో..)

# క్రైం సమాచారం

## విద్యార్థి అదృశ్యం

నవీపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాడాపూర్‌కు చెందిన తోకల అజయ్(16) అదృశ్యమయ్యాడని ఎస్ఐ తిరుపతి తెలిపారు. మండలంలోని జన్నేపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 8వ తరగతి చదువుతున్న అజయ్ ఈ నెల 1న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతడు తిరిగి ఇంటికి చేరుకోలేదన్నారు. అజయ్‌కి గతంలో ఒకసారి ఇలాగే బయటకు వెళ్లగా బంధువుల ఇళ్లలో ఆచూకి లభించిందన్నారు. తండ్రి మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): భార్య తనతో తరచూ గొడవపెట్టుకుంటుందనే మనస్థాపంతో సెల్‌ఫోన్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేసిన సంఘటన ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం జరిగింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. పోలీసులు, ఫైర్‌సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి సదరు వ్యక్తిని కిందికి దింపారు. బాధిత వ్యక్తి వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిలోని గాంధీనగర్‌కు చెందిన పవన్‌కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్నినెలలుగా తన భార్య తనతో గొడవపడుతూ కుటుంబానికి దూరం చేసి మానసికంగా వేధిస్తుందన్నారు. ఇప్పటికే పలుమార్లు ఎల్లారెడ్డి పోలీసుస్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చినా ఆమెలో మార్పురావడం లేదని, తనకు భార్య, పిల్లలు దూరం అవుతుండటంతో మానసిక వేదనకు గురవుతున్నానని ఆవేదన చెందాడు. అనంతరం పవన్, అతని భార్యను కౌన్సెలింగ్ నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్సై-2 సుబ్రమణ్యా చారి, కానిస్టేబుల్ అమర్, ఫైర్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## చిరుత సంచారం

లింగంపేట, డిసెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారం, బూరిగిద్ద, గాంధీనగర్ ప్రాంతంలో చిరుత సంచరిస్తుందని ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు. ఎల్లారెడ్డి- కామారెడ్డి రహదారిపై వెళ్లే ప్రయాణికులు రాత్రివేళల్లో జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. శుక్రవారం రాత్రి ఆ దారిలో వెళ్లే వారికి చిరుత కనిపించిందని తెలిపారు. వారం రోజులుగా మెంగారం శివారులో కనిపించిన చిరుత, శుక్రవారం ఎల్లమ్మతండా, బూరిగిద్ద ప్రాంతంలో కనిపించడంతో వాహనదారులు, ఆయా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పల్లెల్లో సుదర్శన్‌రెడ్డి ప్రచారం


మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

నవీపేట,డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): నవీపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కేఎల్‌వీ రేఖ రాజేందర్‌గౌడ్‌కు మద్దతుగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెను సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కేఎల్‌వీ రాజేందర్ గౌడ్, మోస్రా సాయిరెడ్డి, భగవాన్ తదితరులున్నారు.

**రెంజల్/ఎడపల్లి:** రెంజల్, దూపల్లి, కళ్యాపూర్, సాటాపూర్, తాడ్‌బిలోలి, ఎడపల్లి మండలంలోని జానకంపేటలో సర్పంచ్ అభ్యర్థుల తరఫున ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్, నాయకులు రాధా కిషన్ గౌడ్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీమన్న ఉత్సవాలు


మెండోరాలో భీమన్న గజాలను ఊరేగిస్తున్న నాయక్‌పోడు కులస్థులు

మెండోరా , డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో భీమన్న ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ ఆదివాసీ నాయక్‌పోడు కులస్థులు శనివారం ఉదయం ఆలయం వద్ద ఉన్న దేవుడు గజాలను గ్రామంలోకి తీసుకొచ్చి వీధుల్లో ఊరేగించారు. ఆదివారం ఉదయం వాటిని గంగస్నానం కోసం తీసుకెళ్లి సాయంత్రం గ్రామానికి చేరుకుంటారు. సోమవారం వేకువజామున భీమన్న దేవుని కల్యాణం, నాగేల్లి, అగ్నిగుండం కార్యక్రమాలు నిర్వహించినా తర్వాత గ్రామ ఆదివాసీ నాయక్‌పోడ్ కులస్థులందరు భీమన్న ఆలయం వద్దకు వనభోజనాలకు వెళ్తామని ఆదివాసీ నాయక్‌పోడ్ కులస్థులు తెలిపారు.

## పలు పంచాయతీలు ఏకగ్రీవం

కమ్మర్‌పల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొమ్మరిసోడు తండా(డీసీతండా), కొత్తచెరువుతండాలు గ్రామ పంచాయతీగా ఏర్పడగా.. గతంలో ఏకగ్రీవం కాగా ఈ సారి డీసీతండా మాత్రమే ఏకగ్రీవమయింది. ఎస్టీ మహిళా రిజర్వేషన్ రావడంతో గ్రామస్థులు చర్చించుకొని గ్రామానికి చెందిన గుగులోత్ మంజుల దేవేందర్‌తో సర్పంచ్ ఒకే నామినేష్ వేయించారు. 6 వార్డులకు సైతం ఒక్కొక్క నామినేషన్ సమర్పించడంతో వార్డులూ ఏకగ్రీవమయ్యాయి. ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

**జక్రాన్‌పల్లి:** మునిపల్లి సర్పంచ్‌గా ఎం.చిన్నసాయిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సర్పంచ్ స్థానానికి ఎం.చిన్నసాయిరెడ్డి, చింతల గోపి నామినేషన్లు వేయగా.. గోపి ఉపసంహరించుకున్నారు. దీంతో చిన్నసాయిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే 12వార్డుల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మనోహరాబాద్ సర్పంచ్ స్థానం జనరల్ మహిళ రిజర్వేషన్ రావడంతో అల్లూరి లక్ష్మీ, అల్లూరి సుజాత నామినేషన్లు వేశారు. ఇందులో అల్లూరి సుజాత నామినేషన్ ఉపసంహరించుకోడంతో సర్పంచ్‌గా అల్లూరి లక్ష్మి, 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. నల్లగుట్ట తండా సర్పంచ్ స్థానానికి ఎస్టీ మహిళ రిజర్వేషన్ రావడంతో బానోత్ ప్రమీలా ఒక్కరే ఒకేనామినేషన్ వేశారు. దీంతో నల్లగుట్టతండా సర్పంచ్‌గా బనోత్ ప్రమీలా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ధర్పల్లి:** సిరికొండ మండలంలోని సర్పంచ్ తండాలో మాలవత్ శోభ, గోప్యతండా సర్పంచ్‌గా భూక్య మంజుల, వర్ష్యాన్‌తండా సర్పంచ్‌గా బానవత్ బుజ్జి, గోప్యనాయక్‌తండా సర్పంచ్‌గా మాలవత్ సుబ్బా, నార్సింగ్‌పల్లి సర్పంచ్‌గా సుగణ, మెట్టుమర్రి తండా సర్పంచ్‌గా తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వృద్ధాశ్రమానికి విరాళం


వృద్ధాశ్రమ నిర్వాహకులకు విరాళం అందజేస్తున్న విద్యార్థులు

ముప్కాల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని నవీన్ పబ్లిక్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు రూ.18,263 విరాళాన్ని సేకరించి అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. శ్రీసాయి అనాథ ఆశ్రమంలో ఉంటున్న 40 మంది వృద్ధులకు వైద్యం, ఆహారం అందించేందుకు విద్యార్థులు సేకరించిన ఈ నగదును ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు విరాళాల రూపంలో డబ్బు సేకరించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆశ్రమ నిర్వాహకులు అన్నారు.

# సంత మల్లన్న.. సల్లంగా సూడు

- నేటి నుంచి అంక్సాపూర్‌లో ఉత్సవాలు
- రేపు జాతర, రథోత్సవం


గర్భగుడిలో కొలువుదీరిన మల్లన్న స్వామి

వేల్పూర్, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): సంత మల్లన్న దయ ఉంటే చాలు అంతా మంచిగనే జరుగుతది.. ఏ సమస్య వచ్చినా స్వామిని వేడుకుంటే చాలు ఇట్టే పరిష్కారమవుతాయని వేల్పూర్ మండలం అంక్సాపూర్ వాసుల విశ్వాసం. స్వామివారి దయతోనే గ్రామం చలగా ఉందని, పాడి పంటలు, జీవరాశులు బాగుంటాయని వారు పేర్కొంటారు. అలాంటి దయగల్ల స్వామి జాతరకు వేళైంది. ఆదివారం నుంచి అంక్సాపూర్‌లో సంత మల్లన్న జాతర జరగనుంది. ఆలయ చరిత్ర, అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఇలా ఉన్నాయి.

### స్థల పురాణం ఏం చెబుతుందంటే..

అంక్సాపూర్ గ్రామానికి 3కి.మీ దూరంలో ఎత్తయిన కొండపై సంత మల్లన్న ఆలయం ఉంది. ఆలయం చుట్టూ దట్టమైన అడవిలో సాధువులు, సంతులు కఠోర తపస్సు చేసేవారు. అడవిలో పశువులు మేతకు వెళ్లేవి. అనుకోకుండా వ్యాధులు సోకి పశువులు చనిపోయాయి. దీంతో తీవ్ర ఆవేదనతో కుమిలిపోయిన పశువుల కాపారులు అడవిలో తపస్సు చేస్తున్న సాధుసంతులను వేడుకోగా.. గుట్టపై వెలసిన మల్లన్న దేవున్ని పూజిస్తే కష్టాలు తొలగిపోతాయని సూచించారు. దీంతో ప్రజలు అక్కడికి వెళ్లి ఆలయం ఏర్పాటుచేసి స్వామిని పూజించగా.. వ్యాధులు దూరమై జీవరాశులు బతికాయని పెద్దలు చెబుతారు. అప్పటి నుంచి మల్లన్నకు నైవేద్యాలు సమర్పించుకుంటే అన్ని తొలగిపోతాయని వారి నమ్మకం. సంతులు చెప్పిన సూచనల ప్రకారం దేవుడిని వేడుకున్నామని అందుకే సంత మల్లన్న పిలుచుకుంటామని ప్రజలు చెబుతారు.

### ప్రత్యేక కార్యక్రమాలు..

ఉత్సవ మూర్తులను, సంతమల్లన్న విగ్రహాలను శనివారం పల్లకిలో ఆగ్గోల్ల సహాయంతో నగర డోలును మోగించుకుంటూ సంతమల్లన్న గుడివద్దకు తీసుకువెళ్తారు. అలాగే వీరితో పాటు బంతిపువ్వులతో అలంకరించిన షిడే(రథం) గుట్ట వద్దకు చేరుకుంటుంది. ఆదివారం ఉదయం కాలినడకన పల్లకిలో విగ్రహ ప్రతిమలను ప్రవిత గోదావరి నదిలో స్నానం కోసం చిట్టాపూర్ గ్రామానికి డప్పువాయిద్యాలతో తీసుకువెళ్తారు. అక్కడ గోదావరిలో స్నానంచేయించి రాత్రి అంక్సాపూర్ చేరుకుంటారు.ఆదివారం సంతమల్లన్న కల్యాణ మహోత్సవం, సోమవారం జాతర, రథోత్సవం నిర్వహిస్తారు. మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో ఎడ్లబండ్లు, వివిధ వాహనాలపై గుట్ట వద్దకు వచ్చి మొక్కులు చెల్లిస్తారు. ఇందులో భాగంగా భక్తులు బోనాలు వేస్తూ 5రకాల ధాన్యాలను ఒక చోట వేసి వాటిపై ఉడికించిన నైవేద్యాలను సంత మల్లన్న దేవునికి సమర్పిస్తారు. బుధవారం గ్రామంలో జాతర నిర్వహిస్తారు. ఆలయం దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తారు.

### గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో..


సంత మల్లన్న ఆలయం

అంక్సాపూర్ నుంచి ఆలయం వరకు, గుట్ట చుట్టు రథం తిపడానికి రోడ్లు నిర్మించారు. ధర్మశాలలు, విశ్రాంతి గదులు, గుట్టపైన, కింద తాగునీటి ట్యాంకు లను గ్రామభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన మణికంఠ, రిషి

## రాష్ట్రస్థాయి పోటీలకు కలిగోట్ విద్యార్థులు

జక్రాన్‌పల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు మండలంలోని కలిగోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మణికంఠ, రిషి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమచారి, వ్యాయమ ఉపాధ్యాయుడు యాదగిరి శనివారం తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు జరిగే పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు మణికంఠ, రిషిని ప్రధానోపాధ్యయడు పురుషోత్తమచారి, వ్యాయామ ఉపాధ్యాయుడు యాదగిరి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అశోక్

## వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ చూపాలి

- జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్

ముప్కాల్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, చదువులో రాణించేలా చూడాలని డీఈవో అశోక్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం బాల్కొండ ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, శిక్షణ ఇవ్వాలని సూచించారు. తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థులు అన్ని అంశాలను క్షుణంగా చదవాలని, సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాంకిషన్, సురేష్ పాల్గొన్నారు.

## అందరికీ రేషన్ బియ్యం అందాలి

- జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

ఎడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం గ్రామంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సజావుగా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో కార్డు ఉన్న లబ్ధిదారుల సన్న బియ్యం పంపిణీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో రేషన్ కార్డు కలిగి ఉన్న కుటంబాల సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించారా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన బియ్యం పరిమాణం ఎంత, ఎంత మందికి పంపిణీ చేశారు, ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారదర్శకంగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని డీలర్‌కు సూచించారు.


నెహ్రూనగర్‌లో రేషన్ డీలర్‌కు సూచనలిస్తున్న కలెక్టర్


పరిశ్రమలో పసుపు పొడి చేసే యంత్రాలను పరిశీలిస్తున్న రైతు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త సత్యనారాయణ రెడ్డి

## పసుపు పరిశ్రమ పరిశీలన

జక్రాన్‌పల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని మనోహరాబాద్ జేఎంకేపీఎం పసుపు రైతుల ఉత్పత్తిదారుల సంఘ పరిశ్రమను శనివారం రైతు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ సత్యనారాయణరెడ్డి పరిశీలించారు. యూనివర్సిటీలో సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేసిన డాక్టర్ సత్యనారాయణరెడ్డి వివిధ రకాల పంటలపై పరిశీలన చేస్తూ.. ఇతర ఆర్గానిక్ పద్ధతుల్లో పంటలపై రైతు లకు అవగాహన కల్పిస్తూ.. పరిశ్రమలో యంత్రాలను పరిశీలించారు. కేరళ రాష్ట్రానికి చెందిన శాస్త్రవేత్త శశిమందరి సందర్శించి, మారుమూల ప్రాంతంలో పసుపు రైతులు, ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటుచేసి రైతురత్న అవార్డు తీసుకున్న చైర్మన్ తిరుపతిరెడ్డిని అభినందించారు. రైతులు, ఉత్పత్తిదారుల సంఘాల పరిశ్రమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు.

## నాళేశ్వర్, బినోలలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్


నాళేశ్వర్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

నవీపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్, బినోలలో శనివారం పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక గ్రామాలైన నాళేశ్వర్, బినోలలో సుమారు 100మంది పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, నవీపేట ఎస్ఐలు తిరుపతి, యాదగిరి గౌడ్, మాక్లూర్ ఎస్ఐలు రాజశేఖర్, మొగులయ్య, నిజామాబాద్ 5వ టౌన్ ఎస్ఐ గంగాధర్, సివిల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి


బడి బయట పిల్లలను గుర్తించిన సీఆర్పీ

బోధన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని బోధన్ ఎంఈవో నాగయ్య అన్నారు. బోధన్ మండలంలో కొనసాగుతున్న బడి బయట పిల్లల సర్వేను క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఆయ న అన్నారు. శనివారం సీఆర్పీ విజయ్ పెంటాఖుర్దు కాంప్లెక్స్ పరిధిలోని భవానీపేట్ గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను సర్వే నిర్వహించి విద్యార్థిని అక్షయకు కౌన్సిలింగ్ నిర్వహించి సమీపంలోని సంగం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. 6 నుంచి 16 సంవత్సరాల వయసు గల విద్యార్థులను గుర్తించి వారిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలన్న లక్ష్యంగా జనవరి 12 వరకు ఈ సర్వే కొనసాగుతుందన్నారు. ఇది ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతో పాటు ప్రతి బిడ్డకు విద్య అందించడమే ప్రభుత్వ ఆశయానికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులు తదితరులున్నారు.


ఆర్మూర్‌లో నివాళి అర్పిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, దళిత నాయకులు


బోధన్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


యాద్గార్‌పూర్‌లో నివాళి అర్పిస్తున్న దృశ్యం


కోనాపూర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు


డొంకేశ్వర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం


జక్రాన్‌పల్లి మండలకేంద్రంలో..


భీమ్‌గల్‌లో నివాళులు అర్పిస్తున్న దళిత ఐక్య సంఘటన సభ్యులు

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని దళిత సంఘాల నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండలకేంద్రాల్లో, గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషిని గుర్తుచేసుకుంటూ పలువురు వక్తలు ప్రసంగాలు చేశారు. ఆర్మూర్‌లో ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. నవీపేటలో జనవికాస్ సంస్థ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

- నెట్‌వర్క్ ఆంధ్రజ్యోతి


ఆర్మూర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి


రామన్నపేట్ గ్రామంలో..


నవీపేటలో నినాదాలు చేస్తున్న నాయకులు


ఆలూర్‌లో అంబేద్కర్ వర్ధంతి..

# పంచాయతీ టు పార్లమెంట్





జక్రాన్‌పల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఒడిదొడుకులు, విమర్శలు, సత్కారాలు, ఛీత్కారాలు, ఎత్తులు, పైఎత్తులతో కూడుకున్నది రాజకీయం. ఒక్క పదవి దక్కేందుకు ఎంతో మంది ఆదరాభిమానాలు చూరగొనాల్సి ఉంటుంది. అలాంటిది ఒక సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీగా ఎదగడం అంటే ఆశామాషీ విషయం కాదు. కానీ మన ఇందూరు జిల్లా నుంచి ఓ నేత ఆ ఘనత సాధించారు. జక్రాన్‌పల్లి మండలం కేశ్‌పల్లిలో జన్మించిన స్వర్గీయ గడ్డం గంగారెడ్డి తొలిసారిగా 1956 నుంచి 1960 వరకు ఉమ్మడి పడకల్, కేశ్‌పల్లి సర్పంచ్‌గా పనిచేశారు. ఆ తర్వాత టీడీపీ నుంచి 1991లో నిజామాబాద్ ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. 19980- 2004లో రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీడీపీకి రాజీనామా చేసి టీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం 2004లో డిచ్‌పల్లి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన చేసిన పనులు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో, అప్పటి డిచ్‌పల్లి నియోజకవర్గంలో, ఉమ్మడి పడకల్, కేశ్‌పల్లి గ్రామంలో ఆయన చేసిన అభివృద్ధి పనుల గురించి ఇప్పటికీ గుర్తుచేసుకుంటారు.

# ఓట్ల వేటకు రాజకీయ విందు




నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పల్లెపోరు రసవత్తరంగా సాగుతోంది. ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతున్న కొద్దీ గ్రామాల్లో బరిలో నిలిచే నేతలు ఎవరికి వారు గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు. విందులు, పార్టీలు ఇస్తూ అందరినీ తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఏ అవకాశాన్ని కూడా వదులుకోకుండా ప్రతి అవకాశాన్ని ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. ఏ కుటుంబంలో అయితే ఎక్కువగా ఓట్లు ఉన్నాయో వారిని భోజనానికి పిలిచి తమకు ఓట్లు వేసేలా ప్రయత్నాలు సాగిస్తున్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు ఈ విధమైన ప్రచారంతో ముందుకెళ్తున్నారు. ఇంటికి వచ్చిన వారికి ఆప్యాయంగా పలుకరిస్తూ అతిథి మర్యాదలతో విందును అందిస్తూ తమకు ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రత్యేకంగా భోజనానికి రండి అంటూ విందుకు పిలుస్తున్నారు. ఆప్యాయ పలకరింపులతో విందు రాజకీయాలు సాగుతున్నాయి. మరి ఈ విందు రాజకీయాలు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు గెలుపు తివాచీ పరుస్తాయో.. లేదో చూడాలి మరి.





# మెప్పించి.. ఒప్పించి



మోపాల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధికార పార్టీ సహా వివిధ రాజకీయ పార్టీల నుంచి అభ్యర్థులు హోరాహోరీగా నామినేషన్లను దాఖలు చేశారు. మోపాల్ మండలంలో 21 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచ్ స్థానాలకు 105 నామినేషన్లు దాఖలయ్యాయి. అదే విధంగా 192 వార్డు సభ్యులు ఉండగా 400 మంది అభ్యర్థులు పోటీకి నామినేషన్లు వేశారు. నామినేషన్ ఉపసంహరణ 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండటంతో గ్రామాల్లో అధికార పార్టీ నుంచి ఒకరిని మించి ఎక్కువ మంది పోటీ చేసే స్థానాల్లో అభ్యర్థులను ఆ పార్టీ నాయకులు మెప్పించి ఉపసంహరించుకునేలా ఒప్పించే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. మండలంలో ఒక నర్సింగ్‌పల్లి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు చేశారు. ఈ గ్రామం నుంచి అందరూ ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. మిగతా 20 గ్రామ పంచాయతీలకు పోటీ తీవ్రంగా ఉంది. అధికార పార్టీ నాయకులకు బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల అభ్యర్థులు పోటీగా ఉన్నారు. మంచిప్ప, బాడ్సి, ముదక్‌పల్లి, కులాస్‌పూర్, న్యాల్‌కల్ గ్రామాలలో పోటీ తీవ్రంగా ఉంది. నామినేషన్ వేసిన అభ్యర్థులను ఉపసంహరించేందుకు కూడా డబ్బుల బేరం ఆడుతున్నట్లు సమాచారం.



## సమర్థ మహరాజ్‌కు ఘన స్వాగతం



స్వామి సమర్థ మహరాజ్‌తో ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడ టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దుబ్బాకకు చెందిన శ్రీ సమర్థ మహరాజ్ శుక్రవారం రాత్రి బాన్సువాడ మండలంలోని దేశాయిపేట గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, శంభురెడ్డిలు స్వామీజీని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజకు ఏర్పాట్లు

మద్నూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ మండల కేంద్రంలో ప్రతి ఏడాది డిసెంబర్ 7న నిర్వహించే అయ్యప పడిపూజను ఈ ఏడాది సైతం నిర్వహించేందుకు అయ్యప్ప స్వాములు ఏర్పాట్లుచేస్తున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పడిపూజ నిర్వహిస్తున్నట్లు స్వాములు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి స్వాములు, గురుస్వాములు వస్తారన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి పూజ ప్రారంభమై తెల్లవారే వరకు కొనసాగుతుందని చెప్పారు. భక్తులు ఈ పూజా కార్యక్రమానికి తరలివచ్చి అయ్యప్ప ఆశీస్సులు పొందాలని కోరారు.

## బాధిత కుటుంబీకులకు ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

ముప్కాల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని ఇత్వార్‌పేట్ గ్రామానికి చెందిన తుడుం సంపత్ కాలుకు ఆపరేషన్ నిమిత్తం నగదు అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స కొరకు రూ.75వేల ఎల్‌వోసీని మంజూరుచేయించారు. ఈ మేరకు ఆ పత్రాన్ని కుటుంబీకులకు శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నామినేషన్ల పరిశీలన సంపూర్ణం



పచ్చలనడ్కుడలో నామినేషన్‌లను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

వేల్పూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 5 క్లస్టర్‌లలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలను శనివారం అధికారులు పరిశీలించారు. మండలంలో 18 జీపీలకు గాను 121 మంది సర్పంచ్ అభ్యర్థులుగా, 180 వార్డు స్థానాలకు గాను 426 నామినేషన్‌లు దాఖలయ్యాయి. నామినేషన్లను పరిశీలించిన అనంతరం అన్ని నామినేషన్‌లు సక్రమంగా ఉన్నట్లు ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు.

## 'కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం'

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో మోసాలు, అవినీతి, నిర్లక్ష్యం మాత్రమే పెరిగాయని, అభివృద్ధి శూన్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి ఆరోపించారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి చేసుకొని నిర్వహించుకుంటున్న ప్రజా పాలన ఉత్సవాలు అవినీతి, నిర్లక్ష్యం అమలు కాని హామీల ఉత్సవం అని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని ప్రభుత్వ రంగాలు విఫలమయ్యాయన్నారు. బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హోదా దక్కినా.. అభివృద్ధి దూరమేనా..?



బిచ్కుందలోని మునిసిపాలిటీ కార్యాలయం

- 8 నెలల క్రితం మునిసిపాలిటీ హోదా
- ఇప్పటికీ మంజూరుకాని సిబ్బంది
- బిచ్కుందలో కుంటుపడిన అభివృద్ధి
- విలీన గ్రామాల్లో సైతం సమస్యలు
- సిబ్బందిని కేటాయించాలని వేడుకోలు

బిచ్కుంద, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బిచ్కుంద మునిసిపాలిటీగా ఏర్పాటైతే ప్రత్యేక నిధు లతో అభి వృద్ధి పనులు జరుగుతాయని ఎదురుచూసిన ప్రజ లకు నిరాశే మిగిలింది. జుక్కల్ నియోజకవర్గంలో బిచ్కుంద పట్టణాన్ని 8 నెలల క్రితం మునిసిపాలిటీ హోదా ఇచ్చి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ నేటికీ అందుకు సంబంధించిన సి బ్బందిని కేటాయించలేదు. దీంతో బిచ్కుంద పట్టణానికి మునిసిపాలిటీ హోదా దక్కినా అభివృద్ధి మా త్రం దూరమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**సిబ్బందిని ఇప్పటికీ కేటాయించలే..**

మునిసిపాలిటీ విధుల నిర్వహణకు వాస్తవానికి ఒక శానిటైజర్ ఇన్‌స్పెక్టర్, వైద్య అధికారి, శాని టైజర్ జవాన్, మేనేజర్, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అకౌంటెంట్, సీనియర్ అసిస్టెంట్ ఇద్దరు, జూనియర్ అసిస్టెంట్ ఐదుగురు, వార్డు అధికారులు నియమతులవ్వాలి. కానీ బిచ్కుంద మునిసిపాలిటీలో ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్, అకౌంటెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉన్నారు. ఇక మేనేజర్, టౌన్ ప్లానింగ్ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అధికారి డిప్యూటేషన్‌లపై కొనసాగుతున్నారు.

**విలీన గ్రామాల్లో ప్రజల ఇబ్బందులు..**

మునిసిపాలిటీలో విలీనమైన గోపన్‌పల్లి, దౌల్తాపూర్, కందర్ పల్లి గ్రామాలో సైతం సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధల్లో బోరుమోటార్ చెడిపోతే కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గతంలో ఉన్న పంచాయతీ పాలనే బాగుండేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. మునిసిపాలిటీ పరిధిలోని 22 వేల మంది ప్రజల సమస్యలు అభివృద్ధి కోసం పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### పంచాయతీ పాలనే బాగుండేది



బిచ్కుంద మునిసిపాలిటీలో మా గ్రామం విలీనమయ్యాక ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. గ్రామ పంచాయతీ పాలననే బాగుండేది. వద్దన్నా మా గ్రామాన్ని విలీనం చేశారు. ఇప్పుడు సమస్యల పరిష్కారానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- రోహిదాస్, కందరపల్లి గ్రామస్థుడు

### నిధుల కొరత ఉంది



నిధులు లేక సమస్యలు పరిష్కరించడంలో ఇబ్బంది ఏర్పడుతోంది. ప్రస్తుతం మునిసిపాలిటీలో వసూలైన ఇంటి పన్నులతో సమస్యలు పరిష్కరిస్తున్నాం. పూర్తిస్థాయిలో సిబ్బంది లేరు.

- ఖయ్యూం, మునిసిపల్ కమిషనర్

## అర్ధరాత్రి వరకు నామినేషన్ల పరిశీలన

మద్నూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలో నామినేషన్ల పర్వం రాత్రి వరకు కొనసాగగా అర్ధరాత్రి వరకు అధికారులు నామినేషన్లను పరిశీలించారు. మద్నూర్ మండలంలో 21 గ్రామపంచాయతీలకు గాను 164 దరఖాస్తులు రాగా, 202 వార్డు స్థానాలకు 446 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా డోంగ్లి మండలంలో 13 గ్రామ పంచాయతీలకు 91 మంది సర్పంచ్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 116 వార్డులకు గాను 254 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో డిసెంబర్ 17న మూడో విడత ఎన్నికలు జరగనున్నాయి.

**జుక్కల్:** మండలంలో వివిధ గ్రామ పంచాయతీలలో 162 మంది సర్పంచ్ పదవికి నామినేషన్లు సమర్పించారు. అదేవిధంగా వార్డు సభ్యులుగా 462 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినట్లు జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం రోజు అభ్యరుల నామినేషన్లు పరిశీలించగా నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని ఎన్నికల అధికారులు తెలిపారు. నామినేషన్లు సమర్పించిన అభ్యర్థులు ఆదివారం రోజు గుర్తులు కేటాయిస్తామని ఎంపీడీవో అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల తుది జాబితా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి బ్యాలెట్ పేపర్ ముద్రణ జరుగుతుందన్నారు.

## ఈశ్వరచారి త్యాగం వృథా కాదు



బోధన్‌లో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బోధన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఈశ్వర చారి త్యాగం వృథా కాదని బోధన్ బీసీ జేఏసీ సంఘాల కన్వీనర్ గాండ్ల రవీందర్ యాదవ్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద బీసీ రిజర్వేషన్‌ల కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారికి ఘన నివాళులు అర్పించారు. స్వార్థ రాజకీయాలకు మరో విశ్వకర్మ ముద్దుబిడ్డ ఆత్మహుతి చేసుకున్నాడని, బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం అమరుడైన ఈశ్వర చారి ఆత్మత్యాగం వృథాగా పోదన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మారోజి సుధాకర్ చారి, బీసీ సంఘం నాయకులు గుమ్ముల అశోక్ రెడ్డి, మాసుల శ్రీనివాస్, గోపి కిషన్, రవి శంకర్ గౌడ్, శంకర్ గౌడ్, హన్మాండ్లు చారి, శేఖర్, శ్రీను, అశోక్ చారి, ఉదయ్, కస్పా లింగం, సాగర్ గౌడ్‌లతో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డీఎంహెచ్‌వోకు సన్మానం



డా.రవీందర్‌ను సన్మానిస్తున్న గామస్థులు

ఏర్గట్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఇటీవలే డిప్యూటీ డీఎంహెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన డా.రవీందర్‌ను శనివారం గ్రామస్థులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డం లింగారెడ్డి, కొరిపెల్లి లింగారెడ్డి, ఇప్ప మాల్లారెడ్డి, కొరిపెల్లి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



నీలాలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

రెంజల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ సీఐ విజయ్ బాబుఅన్నారు. శనివారం మండలంలోని నీలా, సాటాపూర్ గ్రామంలో పోలీసులు కవాతు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా సాగేందుకే పోలీసుల కవాతు నిర్వహించినట్లు సీఐ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని సూచించారు. కవాతులో బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ, బోధన్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి, రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్, రెంజల్, ఎడపల్లి మండలాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగానికి రాజీనామా చేసి.. ఎన్నికల బరిలో దిగి

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. ఎల్లారెడ్డి మండల పరిధిలోని మాచాపూర్ గ్రామ పంచాయతీలో గత 15 సంవత్సరాలుగా కారోబర్‌గా విధులు నిర్వహి స్తున్న ఖాజాపాషా తన ఉద్యోగానికి రాజీనా మా చేసి సర్పంచ్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థుల మద్దతుతోనే సర్పంచ్ బరిలో నిలిచా నని, గ్రామస్థులు తనకు అండగా ఉన్నారని అన్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని అన్నారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



ఏర్గట్ల మండల కేంద్రంలో అయ్యప్పస్వామి పల్లకి సేవలో పాల్గొన్న మహిళలు

ఏర్గట్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని అయప్ప స్వామి దేవాలయంలో శనివారం అయ్యప్ప ఆరట్టు పల్లకి సేవ నిర్వహించారు. సొడలా వినోద్ గురుస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు రాకేష్ పంతులు ఆధ్వర్యంలో పలకి సేవ ఆయలం నుంచి గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లగా అయ్యప్ప స్వాములు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆలయం వద్ద స్వామికి అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



వేల్పూర్‌లో పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

**వేల్పూర్:** మండల కేంద్రంలో తీగెల మధు గురుస్వామి ఇంట్లో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని పురోహితులు కరుణాకరణ్ శర్మ, పవన్‌సింగ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి భక్తిపాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

**బోధన్:** అయ్యప్ప దీక్ష చాలా పవిత్రమైనదని, కఠోరమైన దీక్షతో స్వామిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అయ్యప్ప ఆలయ అర్చకులు సంతోష్ శర్మ అన్నారు. శనివారం బోధన్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో కొనసాగుతున్న భిక్ష కార్యక్రమం శనివారంతో 23వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్‌తో పాటు బోధన్‌కు చెందిన పుష్ప, సుశీల, పాలడుగు చైత్విన్, శ్రీనివాస్‌లు అయ్యప్ప స్వాములకు భిక్ష నిర్వహించారు.గురు స్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

బాన్సువాడటౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ వర్థంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లు శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**బీర్కూర్:** బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు యన్. బాల్‌రాజ్ మాట్లాడుతూ.. డా.బీఆర్ అంబేద్కర్ మన దేశ ప్రజల కోసం, వారి హక్కుల కోసం అనేక రకాలుగా పోరాడారని అన్నారు. దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి బస్వరాజ్ పటేల్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆ రిఫ్, అంబేద్కర్ సంఘం నాయకులు కొరిమె రఘు, బ్రహ్మయ్య, అంబేద్కర్ సంఘం బీర్కూర్ నాయకులు మేడే శ్రీకాంత్, గైని శివ, మెంటే మధు, సంగేమ్ శివ, గైని చింటూ, గైని క్యాకయ్యా, ముడ లక్ష్మణ్, ఎసమ్మ చింటు పాల్గొన్నారు.

**మద్నూర్:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్నవారు స్థానిక పెద్దశక్కర్గగా చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ అంబేద్కర్ బాటలో నడవాలని సూచించారు.



బాన్సువాడలో అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం



బీర్కూర్‌లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న నాయకులు

## జర దేఖో



రోడ్డు పక్కన దట్టంగా పెరిగిన పొదలు

## గుబులు పుట్టిస్తున్న పొదలు

డొంకేశ్వర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ నుంచి తొండకూర్ వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. డొంకేశ్వర్ నుంచి అన్నారం రహదారిలో తెప్పలమడుగు సమీపంలో రోడ్డు పక్కన పొదలు, చెట్ల కొమ్మలు దట్టంగా పెరిగి వాహనదాలకు అడ్డొస్తున్నాయి. రోడ్డు ఇరుకుగా మారండంతో ఎదురెదురుగా భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు రోడ్డు పక్కకు వెళ్లలేకపోతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు పక్కకు వెళ్తే కొమ్మలు తగులుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు ఆనుకుని ఉన్న పొదలు, చెట్లను కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.



వీసీలో మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ సాయిచైతన్య

## ఎన్నికల నిర్వహణ బాధ్యత పోలీసులదే

» పోలీసు కమిషనర్ సాయిచైతన్య

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత అని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని పోలీసు కమిషనర్ మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా పోలీసు అధికారులు, ఎస్‌హెచ్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎన్నికల నియామవళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర పదార్థాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్, నాకబందీలు, ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగాలన్నారు. ఎస్‌హెచ్‌వోలు, విలేజ్ పోలీస్ ఆఫీసర్‌లు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలీస్ కేంద్రాలను పరిశీలించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాలన్నారు. సోషల్ మీడియాలో అనుచిత వాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసేలా చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. లాడ్జీలు, గెస్ట్‌హౌజ్‌లు, కమ్యూనిటీహాల్స్, ఫంక్షన్‌హాల్‌లలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అనుమానితుల కదలికలు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో రాజకీయ కార్యకలాపాలు పోలీస్‌సిబ్బందికి ఎలాంటి ప్రమేయం ఉండకూడదని హెచ్చరించారు. గత ఎన్నికల్లో వివాదాస్పద కేసుల్లో ఇతర కేసుల్లో నమోదైన రౌడీషీటర్లను బైండోవర్ చేసి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. వీసీలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీశైలం, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, అంజయ్య, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ వీరయ్య, సమచార సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల రక్షణలో హోంగార్డుల పాత్ర అసాధారణం

(5వ పేజీ తరువాయి)

హోంగార్డుల పాత్ర అసాధారణమైనదని సీపీ సాయిచైతన్య అన్నారు. జిల్లాకేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో శనివారం హోంగార్డ్స్ 63వ రైసింగ్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా హోంగార్డులు సాయిచైతన్యకు గౌర వ వందనం చేశారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ 1946 డిసెంబరు 6న హోంగార్డ్ సంస్థను ముంబైలో ఏర్పాటైందని అన్నారు. హోంగార్డ్స్ అంటే కేవలం ఒక విభాగం కాదని సమాజ సేవ కు శాంతిభద్రతకు దృఢమైన మద్దతు అన్నారు. వీరి సేవలో శాంతిభద్రతలకు, ప్రకృతి విపత్తులకు, రవా ణా, ట్రాఫిక్ నిర్వహణల ప్రభుత్వ కార్యక్రమాల అమలులో వీరి పాత్ర అసాధారణమైనదని అన్నారు. గతంలో ఎన్నికల బందోబస్తు, పండగల నిర్వహణలో, కోవిడ్-19 పరిస్థితులలో వీరి కృషి అనితర సాధ్యమన్నారు. రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహణ, అన్ని సందర్భాలలో ముందుండి ప్రజలను రక్షించడంలో ముందుంటారన్నారు. ప్రధానంగా పోలీసుశాఖలో చక్కని విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో షీటీం ద్వారా ఆకతాయిలను అరికట్టడానికి కళాబృందం ద్వారా డ్రగ్స్ అసాంఘీక శక్తులు, మూఢ నమ్మకాలు తొలగించడానికి వారి సేవలు సద్వినియోగం చేసుకుంటున్నామన్నారు. హోంగార్డుకు మెడికల్ గ్రాంట్ 10వేల రూపాయల చొప్పున ఆరుగురికి మంజూరు చేశారు. కరోనా సమయంలో 131 మందికి 5వేల చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. రోజువారి భత్యం వెయ్యి రూపాయలు పెంచడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ వైద్య సౌకర్యం, డబుల్ బెడ్‌రూం హౌజింగ్ స్కీం అందించే ప్రస్తావన పరిశీలనలో ఉందన్నారు. సంక్షేమ చర్యల్లో భాగంగా ఎస్‌డిఎఫ్‌సి, ఆక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో వైద్య భీమా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన 20 మంది హోంగార్డ్స్‌కు ప్రశంసా పత్రాలు అందించారు. వెల్‌నెస్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య కార్డులను సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి బస్వారెడ్డి, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సతీష్, శేఖర్‌బాబు, శ్రీనివాస్, తిరుపతి, ఎస్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు. దేశ సేవలో నిరంతరం శ్రమిస్తున్న హోంగార్డ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

## అడిషనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా ఎండీ రహీముద్దీన్

నిజామాబాద్ లీగల్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ రహీముద్దీన్‌ను అడిషనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రాసిక్యూషన్ డిపార్ట్మెంట్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రహీముద్దీన్‌కు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిళ్ళ సాయిరెడ్డి, కార్యదర్శి మానిక్‌రాజు శుభాకాంక్షలు తెలియజేశారు.



రహీముద్దీన్

# మాతాశిశు మరణాలు జరిగితే కఠిన చర్యలు

» జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిర్లక్ష్యం వల్ల మాతాశిశు మరణాలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి హెచ్చరించారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి మాతా శిశు మరణాల నిరోధక కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా వైద్యసేవలు అందించాలన్నారు. ఏ ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.. ఇందుకు దారితీసిన పరిస్థితులు, వైద్య సేవల్లో ఏమైనా నిర్లక్ష్యం జరిగిందా అని వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను సైతం విచారించి వాస్తవం ఏమిటని నిర్ధారించుకున్నారు. మహిళలు గర్భందాల్చిన నాటి నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరుపుతూ అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. వలస కార్మికులపట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని వైద్య సేవల విషయంలో వారికి తగిన సూచనలు చేశారు. అనంతరం గర్భస్థపూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేద చట్టంపై జిల్లాస్థాయి అడ్వైజరి సమావేశం నిర్వహించారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్‌ల రిజిస్ట్రేషన్, అన్ని ప్రమాణాలు పాటిం చే కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలో లింగ నిర్ధారణ చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ, డిప్యూటి డీఎంహెచ్‌వో రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్వేత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి



గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సైనిక సంక్షేమ అధికారి

## విరాళాల సేకరణలో ఇందూరు రికార్డు

» సాయుధదళాల పతాక దినోత్సవ విరాళాల సేకరణలో జిల్లా టాప్

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సాయుధ దళాల పతాక దినోత్సవ విరాళాల సేకరణలో నిజామాబాద్ జిల్లా ముందంజలో నిలిచింది. గడిచిన పదేళ్లలో ఏడుసార్లు ముందంజలో నిలిచి రికార్డు సృష్టించింది. ఈ సంవత్సరం సైనిక సంక్షేమ నిధికి అత్యధిక విరాళాలు సేకరించిన సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ సైనిక అధికారి రవీందర్‌కు ట్రోఫీని అందజేశారు. శనివారం సైనిక సంక్షేమ అధికారి జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డిని కలిసి ట్రోఫీని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సైనిక సంక్షేమ అధికారి, సిబ్బందిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో వచ్చే సంవత్సరం మరింత పెద్దమొత్తంలో సైనిక సంక్షేమ నిధికి విరాళాలు సేకరించాలని సూచించారు. వరుసగా పదేళ్లకాలంలో 7 పర్యాయాలు జిల్లా ట్రోఫీని దక్కించుకుందని, జిల్లాను ముందంజలో నిలిపేందుకు తోడ్పాటు అందించిన వారికి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలి

(5వ పేజీ తరువాయి)

అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జానకంపేటలో సిబ్బంది ఓటర్ల స్లిప్పులను ఇంటింటికీ పంపిణీ చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని ఓటర్లకు వారి పోలింగ్ కేంద్రం పరిధి వివరాలు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అభంగపట్నంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

నవీపేట,డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): మండలంలోని అభంగపట్నంలో పోలింగ్ కేంద్రాన్ని శనివారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో ఓటర్ల సంఖ్య, సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఏకగ్రీవాల జోరు

(5వ పేజీ తరువాయి)

మెట్‌పల్లి, కొత్తపల్లి, ముత్యంపల్లి, అమాద్‌తండా, సింగంపల్లి తండా సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఏకగ్రీవం కాగా చాలా చోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు

(5వ పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల శ్రీధర్, జెస్సు అనిల్, సీనియర్ న్యాయవాది లోక భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కోర్టుకు భవనాలను పరిశీలిస్తున్న జిల్లా జడ్జి**

భీమ్‌గల్, డిసెంబరు6 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్‌కు మంజూరైన కోర్టుకు తాత్కాలికంగా భవనాలను జిల్లా జడ్జి భారతిలక్ష్మీ, ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి భవ్యశీలతో కలిసి శనివారం పరిశీలించారు. పట్టణ కేంద్రంలోని బస్ డిపో, తహసీల్దార్ కార్యాలయము, ఎంపీడీవో కార్యాలయంలో ఎక్సైజ్ కార్యాలయ భవనాలను జడ్జి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాలలోని సౌకర్యాలపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, లాయర్లు చైతన్య, సురేష్, భూమన్న, ప్రకాష్ తదితరులున్నారు.

## ప్రతీఒక్కరు అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలి

(5వ పేజీ తరువాయి)

భారతదేశానికి గొప్ప మార్గ నిర్దేశంచేసి భారత రాజ్యాంగాన్ని రచించి మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే మనకు హక్కులు వచ్చాయని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణ సారథ్యంలోనే ప్రతిఒక్కరు నడుచుకుంటున్నారని, ఆయన చూపిన బాటలో పయనించి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నూడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, మాజీ మండల అధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, క్రాంతికుమార్, శంకర్, రామాలయ చైర్మన్‌గుండ్ల శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ హన్మంత్ రావు పాల్గొన్నారు.

## అవినీతిని అంతం చేయాలంటే.. ప్రజల్లో చైతన్యం రావాలి

(5వ పేజీ తరువాయి)

అన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతిపై ఏసిబి అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రంగరత్నం మాట్లాడుతూ పరిస్థితులు ఏవైనా అవినీతికి పాల్పడడం నేరమని అన్నారు. ప్రస్తుతం ఇదోక సామాజిక సమస్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ వేణుకుమార్, ఎన్‌సీసి అధికారి లెఫ్టినెంట్ రామస్వామి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ రాజేష్, డాక్టర్ రంజిత, వినయ్‌కుమార్, షేక్ చాంద్, ఎన్ఎస్ అధికారి నాగజ్యోతి, సుధాకర్, రజిత, అధ్యాపకులు లావణ్య, రంజిత్, హన్మండ్లు, రాజేశ్వర్, గంగాధర్, సతీష్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ క్రిష్ణకుమార్, సురేష్, మహేష్, రెహమాన్, శివశంకర్ ఉన్నారు.

# ఏకగ్రీవాల వెనుక మాఫియా నీడ

(5వ పేజీ తరువాయి)

ఆర్మూర్ నియోజకవర్గాలలో గ్రామాభివృద్ధి కమిటీలు ఇసుక, మొరం తవ్వకాలను తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారు. బోధన్ డివిజన్‌లోని మంజీరా పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా జరిగే కోటగిరి, పొతంగల్, వర్ని మండలాల్లో కూడా ఏకగ్రీవాలపై ఇసుకాసురుల ప్రభావం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికలు రావడంతో సర్పంచ్, వార్డుసభ్యులు తమకు అనుకూలంగా ఉన్నవారు ఉంటే భవిష్యత్తులో ఇసుక, మొరం తవ్వకాలకు ఇబ్బందులు ఉండవనే ఉద్దేశంతో మైనింగ్ మాఫియా ఎంతైనా ఖర్చుపెట్టేందుకు ముందుకొస్తున్నట్లు తెలు స్తోంది. అవసరమైతే సర్పంచ్ స్థానాలను వేలంలో దక్కించుకుని లక్షలాది రూపాయలు చెల్లించేందుకు సైతం వెనుకడుగు వేయడం లేదని తెలుస్తోంది.

**సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులు 30లక్షలకు పైనే..**

మోర్తాడ్ మండలం దొన్కల్‌లో సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు రూ.30లక్షలకు పైనే వేలంలో దక్కించుకున్నట్లు ఆరోపణలున్నాయి. వేల్పూర్ మండలం అంక్సాపూర్ సర్పంచ్ పదవి వీడీసీ ఆధ్వర్యంలో రూ.26 లక్షల పైనే వేలంలో దక్కించుకున్నట్లు ఆరోపణలున్నాయి. మాక్లూర్ మండలం మాదాపూర్‌లో మొరం, ఇసుక దందాలో ఆ రితేరిన మాజీ సర్పంచ్ అతని కుమారుడు కలిసి ఎస్సీ రిజర్వ్ అయిన స్థానంలో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తిని ఏకగ్రీవం చేసేందుకు ఏకంగా పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులతో నిజామాబాద్‌లోని ఓ స్టార్ హోటల్‌లో మకాం వేసినట్లు తెలుస్తోంది. పోటీలో ఉన్న ముగ్గురిలో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తితో పాటు మిగతా ఇద్దరిని సయోధ్యకు పిలిచి స్టార్ హోటల్‌లోనే వారిని నిర్బంధించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా జిల్లాలో మైనింగ్ మాఫియా జోరు సాగుతున్న ప్రాంతాలలో ఏకగ్రీవాల వెనక రూ.లక్షలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది.

**సహకరిస్తున్న పోలీసులు**

జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రాంతాల్లో ఇసుక, మొరం అక్రమ తవ్వకాలకు గుట్టలు, చెరువులు మాయమైన ఘటనలున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ గుట్టలు, వాగులలో మొరం, ఇసుక తవ్వకాలు అక్రమ జోరుగా సాగుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండతో రెవెన్యూ, పోలీసు అధికారులు మైనింగ్ మాఫియాకు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ట్రాక్టర్‌లు, టిప్పర్‌లతో మొరం, ఇసుక తవ్వకాలు జరుగుతుండగా ట్రాక్టర్‌కు ఒకరేటు, టిప్పర్‌కు ఒకరేటు చొప్పున స్థానిక పోలీసులు యథేచ్ఛగా దోచుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా భీంగల్, కమ్మర్‌పల్లి, మాక్లూర్, జక్రాన్‌పల్లి, నిజామాబాద్ రూరల్ మండలాల పరిదిలో ఇసుక, మొరం తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో పోలీసు వాహనాలను ఇసుక వాహనాలకు ఎస్కార్ట్ ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. భీంగల్ మండలం బెజ్జోర, బడా భీంగల్ వద్ద గల కప్పలవాగు ప్రాంతంలో రాత్రి సమయాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కమ్మర్‌పల్లి మండలంతో పాటు మోర్తాడ్ మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలతోపాటు మొరం తవ్వకాలు జరుగుతున్నా స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడం ఆరోపణలకు తావిస్తోంది.



ఏకగ్రీవ సర్పంచ్‌ను సన్మానిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

## బిబిపూర్ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం

నిజామాబాద్ రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలం బీబీపూర్ తండా సర్పంచ్‌గా లవుడ్యా రవీందర్‌ను, ఉపసర్పంచ్‌గా జరుపుల రవీందర్‌లను ఎన్నుకున్నారు. వీరు రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ ఆర్.భూపతిరెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బీబీపూర్ తండా నాయకులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను రూరల్ ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచెట్టి గంగాధర్, శ్రీనివాస్, రాంచంద్రంగౌడ్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

**కేశాపూర్‌లోనూ..**

రూరల్ మండలంలోని కేశాపూర్ సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. తేకుర్తి గంగారెడ్డి, మల్లె రాణాప్రతాప్, పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. శనివారం నామినేషన్ల ఉపసంహరణ తర్వాతగంగారెడ్డి ఒక్కరే బరిలో మిగిలారు. దీంతో సర్పంచ్‌గా ఆయన ఏకగ్రీవమయ్యారు. సర్పంచ్ పదవికి పోటీపడ్డ మల్లె రాణాప్రతాప్ ఉపసర్పంచ్‌కు అంగీకరించడంతో ఏకగ్రీవమైందని గ్రామస్తులు తెలిపారు.

## రక్తదానం చేయాలి

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని శ్రీరామ్ గ్రూప్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని దేవిరోడ్‌లో గల శ్రీరామ్‌గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 50 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు జీజీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ్‌గ్రూప్ ప్రతినిధులు రాజ్‌కుమార్, బాస్కర్, రాము, రాజేందర్, శ్రీనివాస్, బాస్కర్‌రెడ్డి, సతీష్, సాయిబాబా, ఉమేష్, రాజు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన వ్యక్తిని అభినందిస్తున్న దృశ్యం






నగరంలో నివాళులు అర్పిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



ధర్పల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజలు



కాంగ్రెస్ భవన్‌లో నివాళులర్పిస్తున్న ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నగేష్‌రెడ్డి, ఇతర నాయకులు

## అంబేద్కర్‌కు ఘన నివాళి

అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నగేష్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజనరేందర్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మీసాల సుధాకర్‌రావు, వేణురాజ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాకేంద్రంలోని పూలాంగ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో నాయకులు నివాళులు అర్పించారు. జిల్లాలోని పలు మండలాల్లో సైతం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించి నివాళులు అర్పించారు. - ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



మోపాల్ మండలం రాణాకుర్దులో..

## సినిమా గైడ్

| | | |
|---|---|---|
| దేవి | : రాజు వెడ్స్ రాంబాయి | (11.15, 2.15, 6.15, 9.15) |
| విజయ్ | : ఆంధ్రకింగ్ తాలూకా | (11.15, 2.15, 6.15, 9.15) |
| నటరాజ్ | : ధురంధర్ (హిందీ) | (11.15 9.15, 2.15, 6.15) |
| లలితమహాల్ | : అమరకావ్యం | (11.15 9.15, 2.15, 6.15) |

**ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్**

| | | |
|---|---|---|
| స్ర్కీన్-1 | : దురంధర్ (హిందీ) | (10.00) |
| | : ఆంధ్రకింగ్ తాలూకా | (1.45, 7.20, 10.20) |
| | : రాజు వెడ్స్ రాంబాయి | (4.45) |
| స్ర్కీన్-2 | : రాజు వెడ్స్ రాంబాయి | (11.00, 10.30) |
| | : దురంధర్ (హిందీ) | (1.30, 06.40) |
| స్ర్కీన్-3 | : రాజు వెడ్స్ రాంబాయి | (1.20, 7.40) |
| | : దురంధర్ (హిందీ) | (3.50, 10.10) |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)**

| | | |
|---|---|---|
| స్ర్కీన్-2 | : జూటోపియా-2 (ఇంగ్లీష్ 3డి) | (11.30) |
| | : దురంధర్ (హిందీ) | (2.00, 6.15, 10.30) |
| స్ర్కీన్-3 | : దురంధర్ (హిందీ) | (10.00, 5.45) |
| | : తేరే ఇష్క్‌మే (హిందీ) | (2.15, 10.00) |
| స్ర్కీన్-4 | : రాజు వెడ్స్ రాంబాయి | (10.10, 4.20) |
| | : ఆంధ్రాకింగ్ తాలూకా | (1.00, 7.10, 10.30) |



| బిస్కెట్ (10 గ్రా.) | ఆర్నమెంట్(10 గ్రా.) | వెండి(10 గ్రా.) |
|---|---|---|
| రూ.1,29,000 | రూ.1,18,000 | రూ.1820 |

| రకం | : లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| సుగుణ (కిలో) | : రూ.150 | రూ.260 | రూ. 280 |
| వెన్‌కాబ్(కిలో) | : రూ.160 | రూ.270 | రూ. 290 |

